మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం

నకిరేకల్ : పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్యం నివారణకు మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. మట్టి విగ్రహాల వినియోగంతో స్థానిక కళాకారులకు పని దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ మురారి శెట్టి ఉమారాణికృష్ణమూర్తి, కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


నకిరేకల్ : మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామగిరి(నల్లగొండ): మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్ కోరారు. ఎన్ఎస్ఎస్ యూనిట్స్, ఏకో క్లబ్, బాటనీ, జువాలజీ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్, ఏకో క్లబ్ కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి, జువాలజీ ఇన్‌చార్జ్ డా. సి.జ్యోత్స్న, అధ్యాపకులు మహేశ్వరి, సరిత, కృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్.కోటయ్య, ఎం.వెంకటరెడ్డి, కె.శివరాణి, ఏ.మల్లేశం, అనిల్‌కుమార్, ఎం సావిత్రి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

నల్లగొండ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో విద్యార్థులకు శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దోసపాటి శ్రీనివాస్, ప్రభాకర్, రాజేందర్, పరమాత్మ, లక్ష్మీనారాయణ, ప్రదీప్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్, వన్ టౌన్ ఎస్ఐ శంకర్, లింగయ్య, నరేందర్, మహేష్ పాల్గొన్నారు.

కనగల్ : మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తహసీల్దార్ బి పద్మ కోరారు. శుక్రవారం కనగల్ మండల కేంద్రంలో యుఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ పద్మ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కే నరసింహారెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ బెల్లి జనార్దన్, రాష్ట్ర అధ్యక్షుడు ఉదావత్ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి బచ్చగోని కిరణ్, ఆర్ఐ సునీత, విగ్రహదాత పి.నగేష్ ఝాన్సీ, కోశాధికారి జగన్ చారి, సభ్యులు నాగమణి, మంజుల, మనీషా, బి వెంకన్న, సతీష్,మహేష్, తిరుపతి తదితరులు ఉన్నారు.


రామగిరి(నల్లగొండ): విగ్రహాలను పంపిణీ చేస్తున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్


కనగల్ : విగ్రహాన్ని అందిస్తున్న తహసీల్దార్ పద్మ

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు లెంకలపల్లి వెంకటేశ్వర్లు విద్యార్థులతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి గ్రామంలో పలువురికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాడిగ అంజయ్య, ఉపాధ్యాయులు రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాలు నిర్ణయించాలి

నల్లగొండ టౌన్: వైద్య ఆరోగ్య శాఖలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పారితోషికాల విధానం రద్దు చేసి కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో మాన్యంచెల్క, పానగల్, లైన్‌వాడీ, మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఏఎస్ఎం, జీఎస్ఎంల నియామకాల్లో ఆశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అద్దంకి నరసింహ, చింత వజ్రమ్మ, కత్తుల సువర్ణ, శైల జ, పద్మావతి, అనురాధ, దేవిక, ప్రేమలత, వీరభద్రమ్మ, శోభారాణి, రేణుక, జ్యోతి, మమత పాల్గొన్నారు.

తిప్పర్తి : వైద్య ఆరోగ్య శాఖలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ఆశా వర్కర్లు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి పార్వతమ్మ, ఆశావర్కర్‌లు రాజేశ్వరి, ధనమ్మ,సైదమ్మ, నిర్మల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఆశావర్కర్‌లకు కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సీఐటీయు జిల్లా నాయకుడు పెంజర్ల సైదులు ఆశా వర్కర్లతో కలిసి ప్రాథమిక వైద్యాధికారి శ్వేతకు వినతిపత్రం అందజేశారు. తవిటి వెంకటమ్మ, చెవుగోని ధనలక్ష్మి, భూపతి రేణుక, చెరుకు జానకి, శోభ, భారతి, పద్మ, మంగమ్మ, సంధ్య పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్: వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్లు

మర్రిగూడ : ఆశా వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మర్రిగూడ మండల కేంద్రంలోని యుపీహెచ్‌సీ వైద్యుడు సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశాలు జంపాల వసంత, మట్టం భాగ్యమ్మ, ఏర్పుల పద్మ, మేరి, యాదమ్మ, రమావత్ జయమ్మ, లక్ష్మీ, విజయమ్మ, సుజాత పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

చండూరు : డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించాలని కోరుతూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని కొండాపురం, నెర్మట, చండూరులో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్‌గౌడ్, పాలెం శ్రీను, భిక్షమయ్య, నర్సింహ, వెంకయ్య, పాపయ్య, లింగయ్య, శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నకిరేకల్ : అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకుంటే గర్భిణులు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ అంజుమ్, సూపర్‌వైజర్ సునీత పోషణ మాసం సందర్భంగా నకిరేకల్ మున్సిపాలిటీలోని బాబాసాహెబ్ గూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవంలో వారు మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది లతీఫా, చల్ల రమాదేవి, నాగలక్ష్మి, సరిత, కమల, సుజాత, లలిత, అన్నపూర్ణ, కవితా తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష అన్నారు. మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో శుక్రవారం పోషణ అభియాన్‌లో భాగంగా ర్యాలీ నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. వైద్య సిబ్బంది అరుణ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. చండూరు మండల పరిధిలోని తాస్కానిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సిబ్బందికి వీడ్కోలు సన్మానం

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పదవీ విరమణ చేసిన సిబ్బందికి శుక్రవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్ షంసున్నీసాబేగం, ఆయాలు బోడ సాయమ్మ, మేడి ముత్తమ్మ, అమరోజు ఎల్లమ్మ, బర్రె సుగుణమ్మ, లక్ష్మమ్మ, లింగమ్మలను చిట్యాల సెక్టార్ అంగన్‌వాడీ టీచర్‌లు శాలువాలు కప్పి చీరలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, ఇందిరా, వరమ్మ, బుజ్జమ్మ, శోభారాణి, కృష్ణవేణి, కనకమ్మ, జయమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.


నకిరేకల్ : బాబాసాహెబ్‌గూడెం కేంద్రంలో మాసోత్సవాల్లో పాల్గొన్న సీడీపీఓ అంజుమ్

మర్రిగూడ: చింతపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓగా పనిచేసిన లావణ్యకుమారి మునుగోడుకు, శివన్నగూడ సెక్టార్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేసిన పద్మ నల్లగొండకు ఇటీవల బదిలీపై వెళ్లారు. శుక్రవారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ అంగన్‌వాడీ కేంద్రంలో వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, శ్రీలత, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


ఉపాధ్యాయుడు రామకృష్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



రాములును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆరు మండలాల్లోని 71 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉద్దీపన సలహాదారుడు డాక్టర్ ఆనంద్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ఎంఈఓలు నాగయ్య, వెంకటేశం, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

నకిరేకల్ మండలం తాటికల్ గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న మార్త రాములుకు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు వచ్చింది. దీంతో శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాములును ఆ పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం ప్రజ్ఞాపురం వెంకన్న, ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మెసంగి హరీష్, చంద్ర, సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, నూకల జానయ్య పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో తిప్పర్తి రోడ్డు స్టేజీ నుంచి గ్రామంలోకి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగి రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈవిషయాన్ని గ్రామస్తులు మాజీ ఎంపీపీ శ్రీదేవిగంగాధర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మాజీ ఎంపీపీ శుక్రవారం జేసీబీ తెప్పించి కంపచెట్లను తొలగించే పనులు చేయించారు. కార్యక్రమంలో బొల్లేద్దు లక్ష్మయ్య, పెరుమాళ్ల నాగయ్య, కట్ట ధనరాజు, కందికంటి శ్రీను, దోరెపల్లి జనాయ్య, బచ్చుపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

మర్రిగూడ : ఓ వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలోని మేటిచందాపురంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మేటిచందాపురం గ్రామానికి చెందిన ఓ వివాహిత గత నెల 27న ఇంట్లో నుంచి వెళ్లింది. ఆమె భర్త పలు చోట్ల వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పత్తి పంటల పరిశీలన

చండూరు: ఇటీవల కురిసిన వర్షాలకు చండూరు మండల పరిధిలోని దోనిపాముల గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను శుక్రవారం కేవీకే, కంపాసాగర్ శాస్త్రవేత్తల బృందం శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు అందించారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నల్లగొండ టౌన్: జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టీఎన్‌జీఓ భవన్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నియామకం

నల్లగొండ టౌన్: ప్రెస్‌క్లబ్ జిల్లా నూతన కమిటీని శుక్రవారం టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కలిమెర నాగయ్య, ఉపాధ్యక్షులుగా మాదరి యాదగిరి, రవి, గోలి విజయ్, జిల్లా కార్యదర్శులుగా దాసరిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కట్ట సుధాకర్, సహాయ కార్యదర్శులుగా ఆవుల లక్ష్మయ్య, కందగట్ల శ్రీధర్, జువేద్ అహ్మద్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జర్నలిస్టులకు సన్మానం

రామగిరి(నల్లగొండ): వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు కేసీ గుప్తా జయంతి ఉత్సవాలు, జర్నలిస్టు డే సందర్భంగా శుక్రవారం వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో జర్నలిస్టుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ కంది భజరంగ్ ప్రసాద్, కారంగి శ్రీను, జర్నలిస్టులు కోటగిరి రామకృష్ణ, సోమచంద్రశేఖర్, వీరెల్లి సతీష్‌లను ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు గజవెల్లి సత్తయ్య, కార్యదర్శి బిక్కుమల్ల రవీందర్, కోశాధికారి గజవెల్లి యాదయ్య, గుండా రమేష్‌బాబు, రీజనల్ చైర్మన్ గుండా భవానీ, జిల్లా ఇన్‌చార్జ్ నూనె కిశోర్, జోనల్ చైర్మన్ బండారు సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి సన్మానం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్‌రెడ్డి, గాదె రమేష్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి వంగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యాదయ్య, రెడ్డిపల్లి యాదగిరి, రవికుమార్, ప్రేమ్‌కుమార్, ఉబ్బని సైదులు, కుంభం వెంకటేశ్వర్లు, సత్యం, హరి, మధు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ..

నకిరేకల్ : నకిరేకల్‌లోని వాసవి కపుల్స్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టు డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను సన్మానించారు. ఇంటర్నేషనల్ ప్రోగాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మావతి, క్లబ్ రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, కపుల్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ గుండా గోపి, ఆయా క్లబ్‌ల అధ్యక్షులు గుండా నరేందర్, వాడకట్టు రాధిక, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్‌యాత్ర

నల్లగొండ టౌన్: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టళ్ల సమస్యలపై ఈ నెల 2న చండూరు నుంచి చేపట్టిన మోటారు సైకిల్ యాత్ర శుక్రవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 26 మండలాల్లో యాత్రలు నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, మల్లం మహేష్, నరేష్, కుంచం కావ్య, లక్ష్మణ్‌నాయక్, బుర్ర సైదా, బుడిగ వెంకటేష్, కోరె రమేష్, ముస్కు రవీందర్, జగన్, వీరన్న, సాయి, పావని, మౌనిక, స్పందన, సంపత్, రవి, రాములు, నవదీప్ పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ పోరు యాత్ర శుక్రవారం నకిరేకల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు పోరు యాత్ర బృందానికి స్వాగతం పలికారు. స్పందన, పావని, రవీందర్, కోరే రమేష్, వెంకటేష్, సన్ని, ప్రవీణ్, జగన్, వీరన్న పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

నల్లగొండ టౌన్ : భూమి కోసం, భుక్తి కోసం దొరల భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని.. హిందూ ముస్లింల పోరాటంగా అబద్ధ ప్రచారాలు చేస్తూ చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని మగ్దూం భవన్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో నైజాంకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటాలు సాగించారన్నారు. ఆ పోరాటంలో 4 వేల మంది అమరులయ్యారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈ నెల11 నుంచి 17 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉజ్జిని రత్నాకర్ రావు, ఉజ్జిని యాదగిరిరావు, బంటు వెంకటేశ్వర్లు, పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, బొడ్డుపల్లి వెంకటరమణ, రామచంద్రం, బొల్గూరి నర్సింహ, తీరుపారి వెంకటేశ్వర్లు, రామలింగయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

బెల్టు దుకాణాలు మూసివేయించాలి

మునుగోడు: గ్రామాల్లో బెల్టు దుకాణాలను పూర్తిగా మూసివేయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు పార్టీ కార్యకర్తలను కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రతి గ్రామంలోని బెల్టు దుకాణాలు నూటికి నూరుశాతం మూసివేయిస్తే ఆ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జాల వెంకన్నయాదవ్, నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, పందుల భాస్కర్, ఎండీ అన్వర్, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, సాగర్ల లింగస్వామి, బొడ్డు యాదయ్యగౌడ్, సైదులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల అభివృద్ధికి కృషి

కనగల్: కల్లుగీత కార్మికుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ సర్పంచ్ పోషమళ్ల లింగయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఎస్ లింగోటం గ్రామంలో గీతకార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్ల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా లింగయ్య గౌడ్ మాట్లాడుతూ నల్లగొండ నియోజవర్గానికి 150కిట్లు వచ్చాయని అందులో లింగోటం గ్రామానికి 18 కిట్లు వచ్చినట్లు తెలిపారు. శిక్షణలో ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ, శిక్షణ అధికారులు శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, పెద్ద గౌడు పోచమళ్ల వెంకన్న, ఆవురేశి జానయ్యగౌడ్, నర్సింగ్ సైదులు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణ అందరి బాధ్యత

నల్లగొండ టూటౌన్ : రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్య నివారణ బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన నీలి ఆకాశాల కోసం స్వచ్ఛమైన గాలి అంతర్జాతీయ దినోత్సవం లో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ్ వాయు సర్వేక్షన్ ర్యాంకుల్లో నల్లగొండ మున్సిపాలిటీ దేశంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, మున్సిపల్ ఈఈ రాములు, డీఈ అశోక్, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి


నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి

చండూరు(గట్టుప్పల్) : అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో సీపీఎం నాయకులు బండ యాదయ్య, బొడ్డుపల్లి సత్తయ్య స్థూప ఆవిష్కరణ సభకు ఆయన హాజరై మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి , సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం, పగిళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మల్లే శ్రీశైలం, అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనంజయ గౌడ్, వల్లూరు శ్రీశైలం , కట్ట శీను, బండ లింగయ్య, రబ్బాని, పబ్బు మారయ్య, కనకయ్య పాల్గొన్నారు.

జిట్టా మృతికి సంతాపం

రామగిరి(నల్లగొండ): తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతికి జాతీయ యువజన పురస్కార గ్రహీత గంజి రాజేందర్ సంతాపం వ్యక్తం చేశారు. భువనగిరి వేదికగా యువతను ఐక్యపరిచి మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఎన్ఆర్ఐలను ఏకం చేసి ఉద్యమంలో వారి పాత్రను క్రియాశీలకం చేశారన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ

కనగల్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టీ జయరాం, సూపరిండెంట్ అండాలు, ఎంపీఓ కే సుమలత, జూనియర్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏపీఎ సుధాకర్, తదితరులు ఉన్నారు.

చెరువులు నింపాలి

కట్టంగూర్ : ఆసిఫ్‌నగర్ కాల్వ ద్వారా కట్టంగూర్ మండలంలోని చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కక్కిరేణి రామస్వామి, యాదయ్య, కట్ట బక్కయ్య, జాల రమేష్, గడగోజు రవీంద్రాచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్ పరీక్షలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్ విభాగంలో ఈఏపీసెట్, ఏఐఈఈఈ, నీట్ తరహాలో శుక్రవారం మాక్ పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూప, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ సంస్థల్లో ఎల్ఐసీకి ఒక ప్రత్యేకత

నల్లగొండ రూరల్: ఇన్సూరెన్స్ సంస్థల్లో ఎల్ఐసీకి దేశంలోనే ఒక ప్రత్యేకత ఉందని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. నల్లగొండలోని ఎల్ఐసీ- 1 బ్రాంచ్ కార్యాలయంలో 68వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఇన్సూరెన్స్ వీక్ సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేసి మాట్లాడారు. బ్రాంచ్ సీనియర్ మేనేజర్ జయప్రకాష్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీను నాయక్, డీఓలు శ్రీనివాసరావు, హర్షవర్ధన్, గురుమూర్తి, వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి, సిబ్బంది, ఉన్నారు.


బహుమతి అందజేస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

- వినాయక చవితి సందడి



నల్లగొండ పట్టణంలో వినాయక విగ్రహాలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

క్లుప్తంగా

భైరు మల్లయ్యకు నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఎం సీనియర్ నాయకుడు భైరు మల్లయ్య స్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశంలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భైరు మల్లయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతుల శంకరయ్య, మహ్మద్ సలీం, పి. నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, పావనగుండ్ల అచ్చాలు, కొండ వెంకన్న, సైదులు, బీమగాని గణేశ్, బొల్లు రవీందర్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న విద్యార్థులు


నగదు అందజేస్తున్న విద్యార్థులు

మునుగోడు: మునుగోడు మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దోటి విప్లవ్ 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అతడి కుటుంబాన్ని ఆదుకునేందుకు 9వ తరగతి విద్యార్థులు చందాలు వేసుకుని రూ.10వేల నగదుతోపాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు అందించిన మరో రూ.11వేలు కలిపి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తాటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు మహ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, లక్ష్మి, నర్సయ్య, గేర నర్సింహ, ఫరాజ్, గణేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నూతన పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

నల్లగొండ: టీ.పీసీసీ నూతన అధ్యక్షుడిగా మహేష్ కుమార్‌గౌడ్‌ను నియమించడంపై డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్‌గౌడ్ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ: ప్రభుత్వ కళాశాలల ప్రధానాచార్యుల సంఘం ఎన్నికలు స్థానిక లెక్చరర్స్ భవన్‌లో శుక్రవారం ఎన్నికల అధికారులు నర్సిరెడ్డి, కాశయ్య, మంగ్యానాయక్ ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా చింతపల్లి ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్, కార్యదర్శిగా టి. సుధారాణి, సంయుక్త కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్, కోశాధికారిగా సీహెచ్. మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పి.గోపాల్‌రెడ్డి, నర్సింహ ఎన్నికయ్యారు. నలగొండ, సూర్యాపేట డీఐఈవోలు దస్రునాయక్, భానునాయక్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. జాకిర్ హుస్సేన్, మోహన్‌రావు, రాక్ఎండ్‌కుమార్, శ్రీదేవి, మల్లయ్య, నరేందర్‌కుమార్, సునిత, విజయనాయక్, జీజేఎల్ఎ అధ్యక్ష కార్యదర్శులు హేమ్లానాయక్, శిల్పలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

శాలిగౌరారం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, డెంకెల లింగయ్య, కల్లూరి లింగయ్య, మక్క బుచ్చిరాములు, సైదుల శ్రీను, అంకర్ల కొమరయ్య, అంకిరెడ్డి సైదులు, చలకాని కుమార్, బట్ట సైదులు, అవనిజ పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు

మర్రిగూడ : క్రీడలు శారీరక ధృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ గురువారావు అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అండర్-17, 14 బాలబాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్, ఎంఎన్ఓ బిట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

కేతేపల్లి: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కేతేపల్లికి చెందిన మనిమద్దె రాజు స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న జంక్షన్ వద్ద బైక్‌పై హైవే దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈప్రమాదంలో బైక్ నడుపుతున్న రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.